

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

గురువారం 21 ఆగస్టు 2025 8 పేజీలు




## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల

# రవాణా, వినియోగంపై గట్టి నిఘా

### - 'దోపమ్స్' పోర్టల్ ద్వారా డ్రగ్ పెడ్లర్స్, ఇతర అనుమానితుల గుర్తింపు

### - జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, (మిగతా 2లో)

# మహిళ దారుణ..హత్య




**సూర్య లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన వడ్డే అలియాస్ ఇరగదిండ్ల చిన్నక్క(41 )అనే మహిళను ఎవరో గుర్తుతెలియ వ్యక్తులు హత్య చేసినట్టుగా ప్రాథమిక అను మానం వ్యక్తం చేస్తున్నట్లు లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి మత్తడి కింది పల్లికి చెందిన చిన్నక్క ఈనెల 5 వ తేదీన కనిపించడం లేదని బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో లింగంపేట్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు అయిందన్నారు. బుధవారం లింగంపేట్ మండలంలోని రాంపల్లి ఫారెస్ట్ లో ఒక మహిళా మృతదేహం ఉన్నదని సమాచారం మేరకు వెంటనే పైన తెలిపిన మిస్సిం గ్ కేసు మహిళ బంధువులతో వెళ్లి చూడగా మిస్సిం గ్ కేసు నమోదైన చిన్నక్క హత్య చేయబడి ఉంద న్నారు.ఇట్టి విష యంలో బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించడం జరిగిందన్నారు.



# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### -ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య నాగిరెడ్డిపేట్,**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా, మంజీరా నది నీటతో పంటలు నీట మునిగిన పంట నష్టపోయిన రైతులను నష్టపరిహారం అందించి ఆదుకుంటని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. ఆయన బుధవారం మండలంలోని చీనూర్, బంజారాతండా,వెంకంపల్లి గ్రామాలలో నీట మునిగిన వరి పంటలను పరిశీలించారు. ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, నీటిపారుదల శాఖ డి ఈ వెంకటేశ్వర్లు , మండల కాంగ్రెస్ నాయకులు గుర్రైన పంటలను పరిశీలించారు.నీట మునిగిన పంట పొలాలను పరిస్థితిని రైతులను కలిసి అడిగి తెలుసుకున్నారు. రైతులకు పూర్తి సహాయం అందించడమే తన ప్రధాన బాధ్యత అని ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని సమస్యను పూర్తిగా సమీక్షిస్తున్నానని తగిన చర్యలు తీసుకునేలా అన్ని అధికార శాఖలతో సమన్వయం చేస్తానని తెలిపారు.మంజీరా నది వరద ప్రభావం అధికమవుతున్న నేపథ్యంలో నిజంసాగర్ ప్రాజెక్టు నుండి 1లక్షా క్యూసెక్కుల నీటి విడుదల చేయించడం జరిగిందన్నారు. జూకల్ ఎమ్మెల్యే (మిగతా 2లో)



## ఇందిరమ్మ లబ్ధిదారులు

# త్వరితగతిన ఇండ్లను నిర్మించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారు మమత నిర్మిం చుకుంటున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేసుకోవాలని లబ్ధిదారుకు సూచించారు. అదేవిధంగా ఈ గ్రామంలో 32 ఇండ్లు మంజూరు కాగా 12 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగిందని వాటిలో మూడు ఇండ్లు బేస్మెంట్ లెవెల్, ఒక ఇల్లు రూఫ్ లెవెల్ వరకు నిర్మాణం జరిగాయని ఇప్పుడు ముహూర్తాలు బాగున్నందున మిగతా లబ్ద దారులు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి కొరత రాకుండా స్థానికంగా ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని, మండల స్థాయి అధికారుల కమిటీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వాడే వస్తువుల ధరలను కంట్రోల్లో ఉంచి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సంతాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను పరిశీలించి ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి సమస్య రాకుండా అధికారులు దగ్గరుండి పరివేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి విజయపాల్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, ఎంపీడీవో సాజిద్ అలీ, మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై గట్టి నిఘా

**(మొదటి పేజీ తరువాయి)**

డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్ట బోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. కాగా, 'డ్రగ్ అఫెండర్స్ ప్రొఫైలింగ్ ఎనాలిసిస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (డోపమ్)' పోర్టల్ ద్వారా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య స్పష్టం చేశారు. ఈ పోర్టల్ సహాయంతో ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పీ సూచించారు. మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా, వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్, ప్రాంతీయ రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు పంపిణీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో ఇద్దరు పేద మహిళలకు బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి బుధవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. జిల్లా లయన్స్ క్లబ్ చైర్మన్ చాకు లింగం, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి, బాల్కొండ ఎస్సై శైలేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఐ శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను ఇలాగే కొనసాగించాలని కోరారు.

## మీ రక్షణ ...మా బాధ్యత....

### విద్యుత్ శాఖ అధికారులు.

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో వినూత్నంగా విద్యుత్ శాఖ అధికారులు గణపతి విగ్రహాలు అమ్మే వ్యాపారుల దగ్గరికి వెళ్లి మరియు కొన్ని మండపాల కమిటీ వారితో సమన్వయంతో వారికి ఒక అవగాహన కల్పించడం జరిగింది. ఏవైతే పెద్దపెద్ద గణపతి విగ్రహాలు ఉన్నాయో తీసుకు వెళ్లే క్రమంలో విద్యుత్ శాఖకు సంబంధించినటువంటి అధికారులకు సమాచారం ఇవ్వాలి అదే విధంగా విద్యుత్తు లైనులను ఎలాంటి పరికరాలతోని కిందికి మీదికి కదిలియవద్దు, చేయకూడదు, విద్యుత్ శాఖ అధికారులు వినాయక మండప యజమానులకు కమిటీలకు అల్టిమేట్ జారి చేశారు. ఏదైనా విగ్రహాలు తరలించే ముందు ముందస్తు సమాచారం గా విద్యుత్ అధికారులకు సమాచారం అందించాల్సిందిగా గణేష్ మండప నిర్వాహకులకు తెలియజేశారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య రెంజల్**

అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే మండలంలోని నీలా శివారులో హంగర్గా గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తుండడంతో ట్రాక్టర్ ను పట్టుకోని డ్రైవర్ పై మరియు యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. తదుపరి విచారణ కొరకు మైండ్స్ అండ్ మినరల్స్ శాఖ అధికారులకు అప్పగించనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**సూర్య బాల్కొండ /ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వ హయాంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం రోజు ఉదయం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బద్దం నర్సారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు టి.సాయన్న, గద్దల రమేష్, జక్కుల శ్రీను, రఫీ, పోశెట్టి, గొర్రె రాములు, గైని రమేష్ తదితరులు పాల్గొన్నారు..



### ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల మీదుగా జాతీయ రక్తవీర్ పురస్కార్‌ను అందుకున్న

## ఎల్లారెడ్డి ఉపాధ్యాయుడు పరుష వెంకటరమణ

**సూర్య ఎల్లారెడ్డి**



అనేకసార్లు రక్త దానం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన పరుష వెంకట రమణ కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం లోని గండి మాసానిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పర్ష వెంకటరమణ ను లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా లడ్డక్ (జమ్మూ,కాశ్మీర్) మంగళవారం న్యూఢిల్లీ లోనీ హెూటల్ అశోక లో జాతీయ రక్త వీర పురస్కార్ జ్ఞాపికను అందజేశారు అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశోక్ అగర్వాల్ ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షులు,ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఐ వి ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తో పాటు తదితరులు పాల్గొని అభినందించారు. అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా మాట్లాడారు ఈ సన్మానం వలన ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత మరింత పెరిగిందన్నారు. మరెందరో యువతి యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేసి ఆపదలో ఉన్న అభాగ్యుల ప్రాణాలను కాపాడాలన్నారు. అవార్డ్ రావడం పట్ల కామారెడ్డి రక్త దాతల సమూహ సలహాదారులు డాక్టర్ బాలు, డాక్టర్ వేదప్రకాష్, డాక్టర్ అనిల్ కుమార్, జమీల్ అహ్మద్,గంప ప్రసాద్,ఎర్ర చంద్రశేఖర్ తో పాటు కుటుంబ సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు అభినందించారు

## నీట మునిగిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**- నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలి**

**సూర్య నాగిరెడ్డిపేట్**



నిజంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల మండలంలోని వెంకంపల్లి,తాండూర్, మాటుర్,చీనూర్,వాడి, నాగిరెడ్డిపెట్,బంజారా తండా, లింగంపల్లి గ్రామాలలో పంట పొలాలు గత 4 రోజుల నుండి అత్యధికంగా ముంపుకు గురవ్వడంతో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ బుధవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ముంపుకు గురైన పంటను పరిశీలించారు. అనంతరం రాంప్రతాప్ థియేటర్లో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ... నిజాంసాగర్ బ్యాక్ వాటర్ ద్వారా నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ మరియు నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,ఎల్లారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి,నాయకులు మోతే శ్రీనివాస్,దుర్గారెడ్డి, వంశీకృష్ణ గౌడ్,గోపాల్, శ్రీనివాస్ గౌడ్,సంతోష్ గౌడ్, బిట్ల మురళి,మిద్దె బాబురావు, కాంతారెడ్డి,వెంకట్ రెడ్డి,ఆదిమూలం సతీష్, ఇమ్రాన్,జేలందర్ రెడ్డి,పరిశోధనరెడ్డి,జితేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ విజ్ఞాన మేళా

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు ఉదయం కాంప్లెక్స్ పరిధిలో సైన్స్ విజ్ఞాన మేళా కార్యక్రమంను చేపట్టారు. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ఆయా పాఠశాల విద్యార్థులు రూపొందించిన కళ చిత్రలను సైన్స్ విజ్ఞాన మేళా సదస్సులో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన వాటిలో నైపుణ్యం కలిగిన వాటిని ఎంపిక చేసి అట్టి విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జె.రవి కుమార్, కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.గంగారాం, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.

**(మొదటి పేజీ తరువాయి)**

లక్ష్మి కాంతారావు అందించిన సహకారంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నీటి ప్రభా వం ప్రవాహానికి ఆటంకంగా ఉన్నా మంజీరా నది ప్రాంతంలోని తుమ్మ చెట్లను తొలగించడానికి 1.25 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఇరిగేషన్ డిఈ, వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాయకులు పర్వత్ రావు, దివిటి కిష్టయ్య,షాహిద్ పాషా,లక్ష్మణ్, ఇమామ్,నాగేశ్వర్,సురేందర్ గౌడ్,మధు, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు

**సూర్య బాన్సువాడ రూరల్**

విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన గురువు కీచకుడిగా మారిన ఘటన బాన్సువాడలో వెలుగులోకి వచ్చింది. తాడ్కోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నగణిత ఉపాధ్యాయుడు గణపతి తరగతి గదిలోనే పలువురువిద్యార్థినుల తో అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపణలు ఉన్నాయి.

### తల్లిదండ్రుల ఫిర్యాదు..కలెక్టర్ ఆదేశాలు.

తమ కుమార్తెలపై ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని తల్లిదండ్రులు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే మండల విద్యాధికారి నాగేశ్వర్ రావు, చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ అధికారి స్రవంతిలతో విచారణ చేపట్టారు. బాధిత విద్యార్థినుల వాంగ్మూలాల ఆధారంగా ఆరోపణలు నిజమని తేలడంతో బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. దాంతో ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎంఈవో నాగేశ్వరరావు తెలిపారు.

### అవగాహన ఫలితమే..

ఇటీవల పోలీసులు, అధికారులు పాఠశాలల్లో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ కార్యక్ర మాలద్వారా విద్యార్థినులు తమపై జరుగుతున్నఅన్యాయాలను బయటపెట్టే ధైర్యం సొంతం చేసుకుంటున్నారని అధికారులు పేర్కొన్నారు.

### ప్రజా స్పందన..

ఈ సంఘటనపై తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలను బోధించి మంచి మార్గంలో నడిపించాల్సిన ఉపాధ్యాయుడు అఘాయిత్యాలకు పాల్పడటం దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో కఠిన పర్యవేక్షణ అవసరమని డిమాండ్ చేశారు.

### భవిష్యత్ చర్యలు..

అభ్యాస స్థలాల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యాశాఖ ప్రత్యేక కమిటీలు,చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లు తరచూ తనిఖీలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## కొత్త రేషన్ కార్డ్ లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకానికి అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

**సూర్య ఎల్లారెడ్డి**



నూతన రేషన్ కార్డులు వచ్చిన లబ్ధిదారులకు గృహజ్యోతి పథకంలో అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కి బుధవారం వినతి పత్రం అందజేసినట్లు. రెండవ వార్డ్ సభ్యులు మహేష్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అనేక మంది నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కొత్త రేషన్ కార్డులు జారీ చేసినవారికి ప్రభుత్వం నిరుపేదలకు అందజేస్తున్న గృహ జ్యోతి పథకానికి అర్హత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో నిరుపేదలైనప్పటికీ చాలామందికి రేషన్ కార్డులు లేకపోవడం వల్ల గృహజ్యోతి పథకానికి దూరమయ్యారు. అయితే ఇటీవల నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం జారీ చేస్తున్న తరుణంలో అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకానికి అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గారిని కోరినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు విద్యుత్ అధికారులతో సంప్రదించి లబ్ధిదారులకు గృహజ్యోతి పథకంలో అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిందనిఅన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు నరేష్, సాయి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వినాయక్ నగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూనమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంత రెడ్డి రాజారెడ్డి మాట్లా డుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో దేశానికి ప్రధాని అయిన నాయకుడని, ఆయన కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించిందని దేశసేవ కోసమే వారి కుటుంబం అంకితమైందని ఆయన తెలిపారు.18 సంవత్సరాల వయసులోని యువతకు ఓటు హక్కు కల్పించి తమకు నచ్చిన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించిన నాయకుడని,అదే విధంగా ఐటి రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లమాత్మకంగా దేశ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడని,అదే విధంగా గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాలు బాగుంటాయి అని చెప్పిన గాంధీజీ మాటలను నమ్మిన ఆయన గ్రామపంచాయతీలకే నేరుగా నిధులు ఇవ్వడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావించి ఆర్టికల్ 73,74 సవరణ ద్వారా నేరుగా గ్రామపంచాయతీలకే నిధులు అందించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు.ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని,రాజీవ్ గాంధీ గారు తీసుకున్న సుదీర్ఘ నిర్ణయాల వలన ఈ రోజు దేశం ప్రపంచ స్థాయిలో అభివృద్ధిలో ముందుంది అని,దేశానికి ఐటీ రంగాన్ని అందించిన నాయకుడని రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణ వల్లనే ఈరోజు దేశం అభివృద్ధి చెందుతుంది అని, యువతకు 18 సంవత్సరాలలో ఓటు హక్కు కల్పించడం గాని, నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు అందించడం గాని రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, యాస్ సి సెల్ నగర అధ్యక్షులు వినయ్,అవిన్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు సుభాష్ జాదవ్, లవంగ ప్రమోద్,రాజేంద్రప్రసాద్, బంటు బలరాం, అపర్ణ,ఆడే ప్రవీణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ బై పాస్ చౌరస్తా లో
# అంబులెన్స్ ను ఢీ కొట్టిన లారీ...

**సూర్య ఇందూర్**



అంబులెన్స్ ను లారీ ఢీ కొట్టింది.ఈ ఘటన నిజా మాబాద్ నగరంలోని బైపా స్ రోడ్డులో చోటు చేసు కుంది.మాక్లూర్ మండ లంలోని చిక్లి గ్రామానికి చెందిన భూమయ్య ను నగర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా కంటేశ్వర్ బైపాస్ రోడ్డు వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి అతి వేగంగా వస్తున్న ఓ లారీ అంబులెన్స్ ను ఢీ కొట్టినట్లు తెలిపారు.దీంతో అంబులెన్స్ డ్రైవర్ రమేష్ కు కాలుకు తీవ్రగాయామ అయింది. మరియు ఈఏమ్ టి నాగిణి కి వెన్నులో బలమైన గాయం అయ్యింది.వీరిని హుటహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి పారిపోతున్న మరోక లారీని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి బైక్ పై వెళ్లి ఆపిపట్టుకుని పోలీసులకు అప్పగించారు.రూరల్ పోలీసులు అక్కడికి చేరుకోని కేసునమెదుచేసుకోని లారీని రూరల్ పోలీసు స్టేషన్ తరలించారు.

## బంగారు సాయిలు కు అంతర్జాతీయ అంబేద్కర్ అవార్డు

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ జిల్లా వాసి,సామాజిక సే వా కార్యకర్త బం గారు సాయిలు కు అమెరికా దేశానికి చెందిన యూని వర్సిటీ ఆఫ్ టో లోసా వారు అంతర్జాతీయ అంబేద్కర్ అవార్డును బహుకరించారు. బుధవారం నిజా మాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు సాయిలు మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి టోలోసా యూని వర్సిటీ వారు అంబేద్కర్ పేరిట ఉన్న అంతర్జాతీయ అవార్డును అందిం చడం ఆనందం కలిగిస్తుంది అన్నారు.ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యతలు పెరిగాయాన్నారు.జిజి కాలేజీలో ఎన్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రస్థా నం ప్రారంభించి నేటి వరకు తాను చేసిన సేవల పేపర్ కటింగ్ లను యూనివర్సిటీ ఆఫ్ టోలోసా కు పంపడంతో తనకు ఈ గుర్తింపు లభించి ంది అన్నారు.జిల్లాలో ఈ అవార్డు సాధించిన వ్యక్తిని తాను ఒక్కడినేనని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కోనేరు సాయికుమార్,అశోక్, షేక్ హుస్సేన్,పింకీ,కేశ్ పల్లి రవి, సక్కి ప్రభంజన్, తదితరులు పాల్గొన్నారు.

# మురికినీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరం లోని విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు బుధవారం మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శిం చారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు విద్యార్థులకు మురికినీటి శుద్ధి గురించి.. ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రతిఒక్కరూ తమ ఇంటి వ్యర్థాలను తడి,పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనాల్లో వేయాలని సూచించారు. వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.నిలువ నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్,జవాన్లు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రీడల్లో ప్రతిభ చూపిన తొర్లికొండ క్రీడాకారులను అభినందిస్తున్న మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్

**సూర్య ఇందూర్**



ఈనెల 16 నుండి 18 వరకు ఐపీ స్టేడి యం ఆదిలాబాద్ లో జరిగిన 5వ సీనియర్ బేస్బాల్ పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ తొర్లికొండ విద్యార్థులు మహిళల విభాగంలో గేడం వనజ, కొంద్ర వైష్ణవిపాల్గొని జట్టు జట్టు విజ యంలో కీలక పాత్ర పోషించి బంగారు పతకాలు అందుకున్నారు. పురుషుల విభాగం లో వేముల రామ్ చరణ్, మెగావత్ శివ లు పాల్గొని తృతీయ బహుమతి సాధించి కాంస్య పతకాలు అందుకున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గంగా మోహన్ తెలిపారు.అలాగే ఈనెల 18 మరియు 19 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 15 వాలీబాల్ పోటీల్లో జిల్లా జట్టు తరఫున పాఠశాల విద్యార్థి బి రాజు పాల్గొన్నాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠ శాల విద్యార్థులు బేస్ బాల్ మరియు వాలీబాల్ క్రీడలలో రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులను తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్ర పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మండల విద్యాశాఖ మరియు పాఠశాల తరఫున అభినంద నలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, గంగాధర్, సునీత, మాలతి, కృష్ణ, పల్లె గంగాధర్ మరియు ఓఎస్ శేఖర్ లు పాల్గొన్నారు.

## రామన్నపేటలో రాజీవ్ గాంధీ జయంతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతరత్న రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన వల్ల దేశం సాంకేతిక రంగంలో ఎంతో ముందుకు వెళ్ళింది అన్నారు అన్ని వర్గాలను న్యాయం చేసేలా పాలించిన నేత అని రాజీవ్ గాంధీ సేవలను మర్చిపోలే నివి అన్నారు ఈ కార్యక్రమంలో జాగిరపు శోభన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బాలుడు ఆచూకీ లభ్యం
# కుటుంభ సభ్యులకు అప్పగింత

**సూర్య మోపాల్**



మోపాల్ మండలంలోని కులాస్ పూర్ గ్రామానికి చెందిన బొద్దుల వరుణ్ (17) గొడవపడి ఇంట్లో నుంచి వెళ్ళిపోయిన బా లుడు ఆచూకీ లభ్య మైంది. పోలీసులు బాలుడిని పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కులాస్ పూర్ గ్రామానికి చెందిన వడ్డెపల్లి గంగాధర్ మన వడు బొద్దుల వరుణ్ డిచ్ పల్లి ఎస్సీ హాస్టల్ ఉంటూ పదో తరగతి చదువు కుంటున్నాడు.ఇటీవల బాలుడు సెలవులు ఉండడంతో ఈ నెల 14న ఇంటికి వచ్చాడు. ఇంట్లో చిన్న గొడవ కావడంతో తిరిగి 18న హాస్టల్ కు వెళ్తున్నానని చెప్పాడు. అయితే హాస్టల్ కు వెళ్ళలేదు. దీంతో కూటుంభ సభ్యులు గాలించిన ఆచూకీ లభించలేదు. వారు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసారు. హాస్టల్ కు వెళ్లకుండా రెండు రోజుల నుండి బస్టాండ్, రైల్వేస్టేషన్, సమీప ంలో తిరుగుతున్నట్లు గుర్తించారు. మంగళవారం అర్ధరాత్రి రైల్వేస్టేషన్ లో ఉన్న వరుణ్ ను రైల్వే పోలీసులు విచారించారు. అనంతరం మోపాల్ పోలీసులకు అప్పగించారు. మోపాల్ పోలీసులు వరుణ్ ను కటుంబ సభ్యులకు అప్పగించారు.

## అక్షర పల్లకిలో బోధన ఉపకారణ పద్ధతులు ప్రారంభం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగు పట్టు సాధించే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెస్ ఆచార్య ప్రవేశపెట్టిన అక్షర పల్లకి కార్యక్రమంలో బోధనాపకార పద్ధతులను ఎంఈఓ రేణుక ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా పిల్లలు సులువుగా తెలుగు భాషను నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా ప్రధానోపాధ్యా యులు రాజన్న మాట్లాడుతూ పిల్లలకు అక్షరాలను పాటలతో తెలుగు నేర్పే అక్షర పల్లకి శిక్షణ కార్యక్రమాలు పిల్లల కోసం ఉంటాయని తెలియజేశా రు.అదేవిధంగా తెలుగు భాషను రక్షించుకోవడానికి మానవ ప్రయత్నంగా అందరం ప్రయత్నం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఇందూరు జిల్లా పరిషత్ పైన కాషాయ జెండా ఎగురేస్తాం

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీజేపీ జిల్లా కార్యాలయంలో మహాజన సంపర్క్ అభియాన్ జిల్లా సమావేశం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి ప్రతి ఇంటికి చేరుకుని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు మార్చి క్రెడిట్ తీసుకుంటోందని విమర్శించారు. రాబోయే ఎన్నికలకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, ఇందూరు గడ్డ మీద కాషాయం జెండా ఎగురేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ అర్వింద్ ధర్మపురి రెండు సార్లు సర్వే నిర్వహించారని, గెలుపు గుర్రాలకే టికెట్ వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం



పేదల నడ్డి విరుస్తుంది తప్ప వారికి చేసింది ఏమి లేదన్నారు ఉప రాష్ట్రపతి అభ్యర్థి గా NDA నుంచి బీసీ అభ్యర్థిని నిలబడితే కాంగ్రెస్ దిగజార్చి ఓడగొట్టాలని కంకణం కట్టుకుంది ఇంకా బీసీల మీద మీ కపట ప్రేమ ఆపండి ఇప్పటికైనా బీసీల మీద రాజకీయం ఆపండి అన్నారు అన్ని వర్గాల అభివృద్ధి బీజేపీ లక్ష్యం అన్నారు ప్రతి ఒక్కరు మీ గ్రామాల్లో వెంటనే మహాజన సంపార్క్ అభియాన్ పూర్తి చేయాలనీ అన్నారు ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎంపీ అర్వింద్ ధర్మపురి కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి, వారిని అండగా నిలుస్తున్నారని తెలిపారు. బలమైన బూత్ ఉంటే సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు గెలవగలమని, ఇందూరు జిల్లాలో జడ్పీ చైర్మన్ పదవీ కైవసం చేస్తామని నమ్మకం వ్యక్తం చేశారు. దొంగ ఓట్ల విషయమై కాంగ్రెస్ అవకతవకలు చేస్తోందని విమర్శిస్తూ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, పెద్దోళ్ల గంగారెడ్డి, గోపిడి స్రవంతి రెడ్డి, పోతనకర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పద్మారెడ్డి పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు కొరకై వేల్పూర్ పి ఆర్ టి యు టీఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలో నేడు మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో పిఆర్టియు టీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాదులో జరగనున్న సిపిఎస్ రద్దు కొరకై మహాధర్నా పోస్టర్ లను పిఆర్టియు టీఎస్ వేల్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. పీఆర్టియు టీఎస్ వేల్పూర్ మండల శాఖ అధ్యక్షులు శ్రీ బోడ దేవానందం,ప్రధాన కార్యదర్శి సి.వి. నరసింహారావు మరియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పెంట జలంధర్,టీ. హరి చరణ్,పతాని గంగాధర్, విజయ్ కుమార్ మాట్లాడుతూ జీవితాంతం 30 సంవత్సరాల కు పైగా ఉద్యోగం చేసినప్పటికీ పెన్షన్ వర్తించకపోవడం దురదృష్టకరమని, షేర్ మార్కెట్ లో పెట్టే డబ్బుల వల్ల పెన్షన్ రాదని, షేర్ మార్కెట్ ఒడిదుడుకుల వల్ల రిటైర్మెంట్ తర్వాత వారి



జీవితం రోడ్డున పడే పరిస్థితి రావచ్చని అటువంటి సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని రాష్ట్ర పిఆర్టియు టీఎస్ నాయకత్వం మరియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సెప్టెంబర్ 1న హైదరాబాదులో తలపెట్టిన సిపిఎస్ రద్దు కొరకై మహాధర్నా కార్యక్రమానికి వేల్పూరు మండలంలో పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయ కత్వం అందించిన సిపిఎస్ మహాధర్నా పోస్టర్ లను నేడు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులు సిపిఎస్ అంతం – పిఆర్టియు పంతమని, సిపిఎస్ వద్దురా! ఓపీఎస్ ముద్దు రా!, జై పి ఆర్ టి యు...జై జై పి ఆర్ టి యు అని నినాదాలను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వేల్పూరు మండల విద్యాశాఖ అధి కారిణి రేణుక మరియు వేల్పూర్ మండల లోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, మల్లీశ్వరి, కే రాజన్న, పిఆర్టి యు టిఎస్ నాయకులు మండల కార్యదర్శి రాకేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సురేష్, జిల్లా కార్యదర్శి నంబి శ్రీనివాస్, రాష్ట్ర ఉపా ధ్యక్షులు,జి రవీందర్, చంద్ర దేవ్, దత్త ప్రసాద్, ఉపాధ్యక్షుడు రాజేందర్ గౌడ్, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్,నరేందర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నాగేంద్ర, స్రవ ంతి,తేజస్విని, తదితరులుపాల్గొన్నారు.

# యువ తెలంగాణ ప్రో కబడ్డీ ఛాంపియన్ - 2025 క్యాంపు ప్రారంభం

**సూర్య ఇందూర్**



యువ తెలంగాణ ప్రో కబడ్డీ ఛాంపియన్ – 2025 క్యాంపు బుధవారం రోజు ఉదయం భుదేవ్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర, జిల్లా స్థాయి కబడ్డీ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించడం జరిగిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంద్యాల లింగయ్య, కె.గంగాధర్ లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో 8జట్లు ఇట్టి ప్రో లీగ్ లో తలపడనున్నట్లు వెల్లడించారు. ఎనిమిది జట్లలో ఒక జట్టు అనగా 'శాతవాహన సైనిక్' టీంను జిల్లా కు ఇవ్వడం అందులో భాగంగా ముప్కాల్ భుదేవ్ ఇండోర్ స్టేడియంలో క్రీడా జట్టుకు శిక్షణ అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 25వ తేదీ వరకు క్యాంపు కొనసాగుతుందని అన్నారు. చీఫ్ కోచ్ గా ప్రశాంత్ వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా క్రీడల నిర్వహణ అధికారి పవన్ కుమార్, జిల్లా కబడ్డీ ఉపాధ్యక్షులు గంగారెడ్డి, ముస్కు భూమేశ్వర్, బద్దం నర్సారెడ్డి, ముస్కు మోహన్, ఎన్.అంజయ్య, పీడీ రాజ్ కుమార్, పీఈటి అన్వేష్, టి.సాయన్న, గోపీనాథ్, రఫీ, ముఖిద్, పోశెట్టి, గైని రమేష్, గొర్రె రాములు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ చరిత్ర కవి కంకణాల రాజేశ్వర్ ను సన్మానించిన డీఈఓ

**సూర్య ఇందూర్**



స్వాతంత్ర్య దినోత్సవం వినాయక చవితి శుభ సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ రోడ్డులోని నిజామాబాద్ జిల్లా బోర్గాం (పి) గ్రామ రెవెన్యూ శివారులో గల శ్రీ లక్ష్మీ గణపతి మహా ఆలయం వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ టి. అరుణ్ కుమార్ శర్మ సభాధ్యక్షతన ఆలయ ప్రాంగణంలోని సాహిత్య సాంస్కృతిక కళావేదికలో దైవభక్తి – దేశభక్తి అనే అంశంపై మంగళవారం రాత్రి జిల్లా స్థాయి కవి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. భీంగల్ పట్టణానికి చెందిన కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ కవి, రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత, చరిత్ర పరిశోధకుడు, వ్యాఖ్యాత కంకణాల రాజేశ్వర్ కవి సమ్మేళనంలో పాల్గొని "దైవభక్తి దేశభక్తి రెండు కళ్ళ లాంటివి" అనే కవితా శీర్షికన చక్కని కవితను చదివి వినిపించారు. ఈ కవిత సభికులందరినీ అలరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ ను శాలువా కప్పి వేసవి సెలవులు వచన కవితా సంపుటిని బహూకరించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, చింతల శ్రీనివాస్ ఇందూరు జిల్లా సీనియర్ కవి వి.పి చందన్ రావు, కవులు కె.వి. రమణ చారి, కవయిత్రులు స్వర్ణ సమత, వసంతా లక్ష్మణ్, జర్నలిస్ట్ కవి భట్టు శ్రీధర్ రాజు, కవులు కవయిత్రులు, బాలకవులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటి సాంకేతిక రంగానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

**సూర్య బాన్సువాడ రూరల్.**



దేశంలో ఐటి సాంకేతిక రంగానికి ఆద్యుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.రాజీవ్ గాంధీ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు,రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి, ముఖ్యంగా సమాచార సాంకేతిక రంగానికి పునాది వేశారని పేర్కొన్నారు. ఆయన తీసుకున్న దూరదృష్టి నిర్ణయాల ఫలితంగానే నేడు భారతదేశం ఐటి రంగంలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు .యువతకు రాజీవ్ గాంధీ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని గుర్తుచేశారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసుదన్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాలేక్, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, ఏజాజ్, నార్ల సురేష్, రవీందర్ గోపాల్ రెడ్డి, అజీమ్,ఎండి గౌస్ పాషా,జహీర్,సయ్యద్ ఇలియాస్,హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోను తనిఖీ చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**సూర్య బాన్సువాడరూరల్**



ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే సంస్థ లక్ష్యమని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోల మన్ అన్నారు. బుధవారం ఆయన బాన్సువాడ ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బం దితో సమావేశమైన సోలమన్, సంస్థ ఆదాయాన్ని పెంచే మార్గా లు, ఖర్చులను తగ్గించే చర్యలపై సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి ప్రయా ణికుల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలునాటారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జ్యోత్స్న, డిప్యూటీ రీజనల్ మేనేజర్ మధుసూదన్, బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం

**సూర్య పెద్ద కొడప్గల్**

పెద్ద కొడపగల్ మండలంలో అంజనీ తాండ మరియు సీతారాం తండాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం కానున్నాయని మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ రెండు పాఠశాలల్లో నాలుగు సంవత్సరాల పైబడిన విద్యార్థినీ విద్యార్థులకు UKG లో అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆయా గ్రామాల్లోని తల్లిదండ్రులు నాలుగు సంవత్సరాల పైబడిన విద్యార్థుల్ని ఆయా పాఠశాలలో యూకేజీలో చేర్పించాలని ఆయన కోరారు

# పెద్ద కొడప్గల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు

**సూర్య పెద్ద కొడప్గల్**

కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో బుధవారం భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధ్యక్షుడు మహేందర్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆయన భారత దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, దేశాన్ని టెక్నాలజీ పరంగా అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిగా గుర్తుచేసుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీకి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**- శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - అవాంఛనీయ ఘటనలు తావులేకుండా గట్టి బందోబస్తు : సీ.పీ సాయి చైతన్య**

**- మంటపాల వద్ద సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్దులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు. కాగా, వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, గోదావరి పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కాగా, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. అయితే నిర్వాహకులు కూడా గణేష్ మండపాల వద్ద ఎవరివారు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. మంటపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాలవ్య, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవి బాబు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పిఆర్టియు మహాధర్నను విజయవంతం చేయాలి

**- పిఆర్టియు మండల అధ్యక్షుడు**

**సూర్య రెంజల్**



సెప్టెంబర్ 1న తలపెట్టిన పిఆర్టియు మహాధర్నను విజయవంతం చేయాలని పిఆర్పియ మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం రెంజల్ మండలంలో పాఠశాలలో పోస్టర్ల ఆవిష్కరణను మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు చేతుల మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలంటూ కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ పిఆర్టియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సెప్టెంబర్ ఒకటవ తేదీన హైదరాబాదులోని ఇంద్ర పార్క్ లో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు పిఆర్టియు ఎన్నో పోరాటాలను చేయటం జరుగుతుందని అందులో భాగంగా మహాధర్న కార్యక్రమానికి మండలంలోని ఉపాధ్యాయులందరూ భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో మండల అసోసియేట్ అధ్యక్షులు తాహేర్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు అపర్ణ, కార్యదర్శి రాజశ్రీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ, శ్రీరాం,శంకర్ జాదవ్, రాష్ట్ర కార్యదర్శి అయుబ్, మండల బాధ్యులు మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు

**- అవార్డును అందజేసిన లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్త**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అశోక హొటల్ లో నిర్వహించిన జాతీయ రక్తవీర్ పురస్కారాల కార్యక్రమంలో భాగంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు వ్యక్తిగతంగా 77 సార్లు,తలసేమియా చిన్నారుల కోసం నాలుగు వేలకు పైగా రక్తాన్ని సేకరించి అందజేసినందుకు గాను జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్త, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఇప్పటివరకు 25 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని,రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా చిన్నారుల కోసం నిర్వహిస్తామని,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం మరింతగా కృషి చేస్తానని అన్నారు.ఈ అవార్డు రావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సౌత్ క్యాంపస్ లో కొనసాగుతున్న పీజీ సెమిస్టర్ పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని స్థానిక బిటిఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ విశ్వ విద్యాలయ పరిధిలోని దక్షిణా ప్రాంగణంలో పీజీ విద్యార్థుల పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం రెండో సెమిస్టర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షలు జరుగుతున్న గదులను దక్షిణా ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ పరిశీలించారు. కాగా పరీక్షలకు మొత్తం 170 మంది విద్యార్థులకు గాను 163 మంది హాజరయ్యారని 7 గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## అంబులెన్స్ ను తనిఖీ చేసిన మండల వైద్యాధికారి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం మండల వైద్యాధికారి హేమీమా 108 అంబులెన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఆక్సిజన్ సిలిండర్, ప్రథమ చికిత్స కిట్టు, రోగులను తీసుకు వెళ్లే స్ట్రెక్చర్ ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలని, 108 సిబ్బంది ఆపదలో ఉన్న వారిని కాపాడేందుకు స్పందించి తక్షణమే చేరుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, 108 సిబ్బంది స్వామి, రాజు ఉన్నారు

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా దోమల నివారణ చర్యలు చేపట్టాలి

**- మండల వైద్యాధికారి**

**సూర్య- బిక్కనూర్**



దోమల నివారణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి నివారణ చర్యలు చేపట్టాలని, మండల వైద్యాధికారి హేమిమా చెప్పారు. బుధవారం అంతర్జాతీయ దోమల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల వల్ల కలిగే ప్రమాదకరమైన డెంగ్యూ, మలేరియా ఇతర వ్యాధుల గురించి వివరి ంచారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఫార్మసిస్ట్ స్వామి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు

## సొసైటీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్**

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ పరిధిలోని ధాన్యపు కొనుగోలు సెంటర్ ఇన్చార్జిల సమస్యల పరిష్కారానికి జిల్లా సహకార అధికారికి సమస్యలు వివరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్ సిబ్బందికి హామీ ఇచ్చారు. జిల్లా పిఎసిఎస్ యూనియన్ కోశాధికారిగా నియమితులై తొలిసారి బుధవారం సొసైటీ కార్యాలయానికి వచ్చిన బుర్ర మోహన్ గౌడ్ ను సొసైటీ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సత్కరించి, తమ సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జులు మహేందర్, రాజు, సురేష్, కిషన్, నరేందర్, సొసైటీ కార్యాలయ సిబ్బంది బాబు, అమృత ఉన్నారు

# ఆంగ్ల విభాగంలో పీ హెచ్ డి

**- మహంతం వాసికి డాక్టరేట్..**

**సూర్య- నవీపేట్**

గిరిజన విద్యార్థులకు ఆంగ్ల భాషను ఎట్లా పెంపొందించాలి అనే అంశం పై చేసిన పరిశోధనకు గాను మహంతం గ్రామానికి చెందిన నీరడు ప్రవీణ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం అత్యున్నత విద్య పి హెచ్ డి పట్టాను ప్రధానం చేసింది. నీరడి ప్రవీణ్ ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు నేతృత్వంలో పరిశోధన చేసిన గ్రంథాన్ని సమర్పించాడు. ఈ సందర్భంగా మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నానికోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణ, విసి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం చేతుల మీదుగా పట్టా అందుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆర్మూర్ గిరిజన గురుకుల పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్నారు.





మండలంలో గల మహంతం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు నీరడి భూమన్న చిన్నమ్మ దంపతులకు 4వ సంతానమైన ప్రవీణ్ కు ముగ్గురు అక్కలు ఒక చెల్లెలు ఉన్నారు. చిన్నతనంలో వ్యవసాయ కూలిగా పని చేస్తూ జన్మించిన గ్రామంలోనే 5వ తరగతి వరకు చదువుకొని, మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు పాఠశాలలో 6 నుండి 10 వరకు విద్యను అభ్యసించి నవోదయ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో కూలిగా పనిచేస్తూ జిల్లా కేంద్రంలో గల గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ పూర్తి చేశారు. డిగ్రీ చేస్తూనే మధ్యాహ్నం పార్ట్ టైం టీచర్ గా, రాత్రి వేళలలో ట్యూటర్ గా ఖర్చుల కోసం పనిచేసేవాడు. హైదరాబాదులో క్యాటరింగ్ బాయ్ గా పనిచేశాడు. ఏంఏ ఇంగ్లీష్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్ లో పూర్తి చేశారు. బిఈడి మరియు ఎంఫిల్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ హైదరాబాద్ లో పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీలో ఆంగ్ల విభాగంలో లోతైన పరిశోధనలు పూర్తి చేసి అత్యున్నత విద్యార్హతలలో ఒకటిగా పరిగణించబడే డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను పొందారు. పరిశోధనలో భాగంగా పుదుచ్చేరి, మైసూర్, బెంగళూరు విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు నిర్వహించారు. ఈ పరిశోధనల కోసం తెలంగాణలో విభిన్న గిరిజన గురుకుల విద్యాసంస్థల నుండి నమూనాలను సేకరించినారు. డిగ్రీ వరకు తెలుగు మీడియంలో విద్యను అభ్యసించి. ఆంగ్ల విభాగంలో పీ హెచ్ డి పట్టా పొందడంతో పలువురు ప్రశంసిస్తున్నారు. పి హెచ్ డి పట్టా పొందిన నీరడు ప్రవీణ్ ను కుటుంబ సభ్యులు, తోటి లెక్చరర్లు, బంధుమిత్రులు అభినందించారు. తన విద్యాభ్యాసంలో తల్లిదండ్రులు అపారమైన తోడ్పాటు, భార్య ప్రోత్సహం, కుటుంబ సభ్యులందరి అండదండలు లభించాయని వారి సాయసహకారాలు లేకపోతే నేను ఈ స్థాయికి చేరుకునే వాన్ని కాదని. తనను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ, తనలో ఆత్మవిశ్వాసం నింపుతూ ముందుకు నడిపించారని వారి త్యాగం, ఆశీర్వాదాలు, ప్రేమ నా విజయానికి మూలధారమని పేర్కొన్నారు.

## ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ ప్రధానికి దక్కుతుంది

**సూర్య- బిక్కనూర్**



దేశంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీకి దక్కుతుందని టిపిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కోటాను స్వామి, నీల ఆంజనేయులు, తాటిపాముల విజయ్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మండల స్థాయి బోధనాభ్యసన ఉపకరణాల మేళ

**సూర్య రెంజల్**



విద్యా బోధనభ్యాసనల ఉపకరణాల మేళా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. బుధవారం రెంజల్ మండలంలోని సాటపూర్ యుపిఎస్ పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ బోధనాభ్యసన ఉపకరణాల మేళ మండల స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించి, పీ, ఎస్ మరియు యుపిఎస్ పాఠశాల పరిధిలో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, ఇంగ్లీష్ ఈవీఎస్ ల పై బోధనోపకరణాలను తయారు చేసి తీసుకురావటం జరిగిందని తెలిపారు. టియల్ఎం ఎస్ అభ్యసించిన సామర్థ్యాల సాధన కొరకు ఉపయోగపడుతుందని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, రేఖ, వివిధ పాఠశాలలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్ల తొలిగింపు

**-డిఈ విజయసారధి**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్,గాంధారి మండలాలలో పలు ప్రాంతాల్లో బుధవారం కేబుల్ వైర్లను తొలగించి నట్లు డిఈ విజయ సారథి తెలిపారు.టీజీ ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైరల్ తొలగింపు కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని రామంతపూర్ లో కేబుల్ వైర్ల వల్ల ఐదుగురు మరణించారన్నారు.వినాయక చవితి,దుర్గామాత ఊరేగింపుల సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగ కుండా ముందస్తు జాగ్రత్తగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్ లను తీసివేశామని అన్నారు. సక్రమ పద్ధతిలో స్లీపింగ్, క్లిప్పింగ్స్ పద్ధతి అనుస రించి విద్యుత్ ప్రమాదం జరగకుండా చూడాలని అన్నారు.కేబుల్ ఆపరేట ర్లు,ఇంటర్నెట్ ఆపరేటర్లు సహకరించాలని కోరారు.విగ్రహాలను మంటపాట కు,అమ్మకపు కేంద్రం తరలించే సమయంలో రహదారిపై ఉన్న విద్యుత్ వైర్ల దగ్గరగా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.10 అడుగుల కంటే ఎత్తైన విగ్రహాలను తరలించే ముందు తప్పనిసరిగా విద్యుత్ శాఖ అధికారు లకు సమాచారం ఇవ్వాలని వినాయక మండ పాల నిర్వాహకులకు సూచిం చారు.ఎట్టి పరిస్థితులను సొంతగా విద్యుత్ లైన్లను పైకి ఎత్తడం,తాకడం ప్రయత్నించ వద్దన్నారు.ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే సమీప విద్యుత్ అధికారులు సంప్రదించాలన్నారు.టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచార ఇ వ్వాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ మల్లేష్,ఏఈ సాయి నాథ్, హరీష్ రావు, సబ్ ఇంజ నీర్ భాస్కర్,లైన్మెన్ వాయిద్, అసిస్టెంట్ లైన్మెన్లు అనిల్,ఆదిరెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## 23న సదస్సును విజయవంతం చేయండి

**సూర్య- నవీపేట్**



ఈనెల 23న చలో బోధన్ మహా గర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని వి హెచ్ పి అధ్యక్షులు ప్రవీణ్ బుధవారం అన్నారు. ఈ మహా గర్జన సన్నాహక సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ఆయేషా ఫంక్షన్ హాల్ బోధన్ లో నిర్వహించే కార్యక్రమానికి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి వికలాంగులు, వితంతులు, బీడీ కార్మికులు, చేయూత పింఛన్ దారులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరినారు.

## నగరంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఉదయం ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. ఆర్యనగర్, ప్రగతినగర్, ఖిల్లా రోడ్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. విధులకు హాజరైన శానిటేషన్ సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను నిశితంగా పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని నివాస ప్రాంతాలలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు శానిటేషన్ సిబ్బంది ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చూడాలన్నారు. డ్రైనేజీలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలని అన్నారు ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ విభాగం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ పక్కాగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు ఉన్నారు.

## దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య రెంజల్**



వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారి వినయ్ కుమార్ సూచించారు. బుధవారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, ఫైలేరియా, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణధికారి రవీందర్, ఎంఎల్ హెచ్పి లక్ష్మీనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు రోషమ్మ రామకృష్ణ, పాఠశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యాలయం లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి వెంకట్ రాంరెడ్డి..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు బుధవారం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నినాదాలు చేసారు అనంతరం స్వీట్లు పంచిపెట్టారు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి వెంకట్ రాం రెడ్డి ,మాజీ ఎంపీపీ చేన్న లక్ష్మన్, మాజీ జడ్పిటిసి గాయజోద్దీన్ రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఆధునికరణ, ఐటీ సంస్థలు నిలపడంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎంతో అహర్నిశలు కష్టపడిన నేత రాజీవ్ గాంధీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుఖేందర్ రెడ్డి, నాగం శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు సజ్జాద్ఉల్లా, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజార్ ఖాద్రి, తో పాటు సంజీవరెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

# సుర్బిర్యాల్ గ్రామంలో అక్రమ నిర్మాణల మూసివేత

### - న్యాయసేవ సంస్థ చిరువిజయం -చట్టమే అంతిమమని రుజువు -విడిసిల ఆధిపత్యానికి చెక్

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి:**
ఆధిపత్యం, అణచివేత, సామాజిక వెలివేత, చట్టం మాకు లెక్కలేదనే భావాజాలం, మేము చేసిన తీర్మాణమే అంకుశం అంటు పెడపోకడలకు పోయిన గ్రామ అభివృద్ధి కమిటీల అన్యాయపు ఆగడాలు అంతం అయ్యేదిశగా అడుగులు పడుతున్నాయా అంటే అవుననే అనుకోవాల్సి వస్తున్నది. ఒక కులాన్నే లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దృష్టిలో పడిన తాళ్ళ రాంపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ అఖరుకు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. వి. ఎన్ భారత లక్ష్మీ, సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు, జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆర్మూర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకటేశ్వర్ రెడ్డి లు అందరు కలసి తాళ్ళ రాంపూర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి చట్టం విలువ, గ్రామలలో విడిసిల చట్ట వ్యతిరేక చర్యలు వద్దంటు చేసిన హితబోధను



విన్న విడిసిలు క్రమక్రమంగా న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థల ఆలోచనకు ఆచరణ రూపం ఇస్తున్నాయి. తాళ్ళ రాంపూర్ విడిసి రద్దు చేసుకుని ఆదర్శంగా నిలుస్తున్నది. బహిష్కరణలు, జరిమానాలు, సాంఘిక వెలివేతలు లేని గ్రామంగా మారబోతున్నది. తాజాగా ఆర్మూర్ మండల పరిధిలోని సుర్బీర్యాల్ గ్రామంలో సర్వజన సంగం రద్దుచేసుకొని అధికార వ్యవస్థలతో కలిసి నడవబోతున్నది. సుర్బీర్యాల్ గ్రామంలో నీటి పారుదల శాఖ స్థలంలో నిర్మించిన కమర్సియల్ కాంప్లెక్స్ కు గ్రామ పంచాయతీ అనుమతి ఉన్నదా లేదా అనేది విచారించి, మడిగెల కిరాయి డబ్బులు ఎవరి జేబులోకి వెళుతున్నాయో నివేదిక సమర్పించాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆదేశించడంతో నివేదికలు రూపొందించిన ఆర్మూర్ మండల తహసీల్దార్, నీటిపారుదల శాఖ అధికారులు గ్రామంలో చెరువు స్థలంలో అక్రమంగా కమర్సియల్ కాంప్లెక్స్ నిర్మించారని తేలడంతో మడిగెల లలో కిరాయికి ఉన్నవారికి నోటీసులు ఇచ్చి మడిగెలను మూసివేయించిన అధికారులు. చట్టం ఉన్నది దానిని అమలు చేయడమే కావలసింది.రెండు వివాదాలు తాళ్ళ రాంపూర్, సుర్బీర్యాల్ విడిసి లలో మార్పు మరికొన్ని విడిసిలకు ఆదర్శప్రాయంగా నిలవాలని బుద్దిజీవుల బలమైన కోరిక. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కృషి, పోలీసు, కార్యనిర్వాహక శాఖల సహకారం వెరసి ఉమ్మడి కార్యాచరణ కార్యరూపం దాల్చిందని తాళ్ళ రాంపూర్, సుర్బీర్యాల్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ...!

**- విద్యార్థినిలతో సహపంక్తి భోజనం చేసిన ఆర్డీవో పార్థసింహారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ ను ఆర్డిఓ పార్థ సింహారెడ్డి, తహసిల్దార్ ప్రేమ్ కుమార్ లు, బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, వాష్ రూమ్, లైబ్రరీ, పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం విద్యార్థినీలతో రోజు భోజనం ఇలాగే ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు, విద్యార్థినిలతో పలు అంశాలపై మాట్లాడుతూ భవిష్యత్తులో ఏమి కావాలి అనుకుంటున్నారు అంటూ కుశల ప్రశ్నలు వేశారు, అంతే ఉత్సాహంతో ఆర్డీవో పార్థ సింహారెడ్డి అడిగిన ప్రశ్నలకు విద్యార్థిని విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు, విద్యార్థినిలు ఇచ్చిన సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు,



ఆయన వెంట తహసీల్దార్ ప్రేమ్ కుమార్ , ప్రిన్సిపాల్ గాంధీ, వైస్ ప్రిన్సిపాల్ జహంగీర్, ఉపాధ్యా యులు రాజశేఖర్, బలవంత రావు, లక్ష్మణ సింగ్, విద్యారమణ ఉన్నారు.

## పిఆర్టియు ధర్నాను విజయవంతం చేయండి

**సూర్య- నవీపేట్**



సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దుకు పిఆర్టియు ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బుధవారం పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో సెప్టెంబర్ 1న కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు కొరకు తలపెట్టిన మహాధర్నా కార్యక్రమం పోస్టర్ లను ఆవిష్కరించారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల లక్షలాది మంది ఉద్యోగుల జీవిత భద్రత ప్రశ్నార్థకంగా మారిందని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల అందరూ ఐక్యంగా పోరాడి సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు పెద్దోళ్ల భూమన్న, మేక సుధాకర్ రెడ్డి, బోగ లక్ష్మణ్, హన్మరెడ్డి, అశోకరావు, దేవా రెడ్డి, గంగోని శ్రీనివాస్, కే రమేష్, రాధా, నర్సయ్య, గంగాధర్, రాజేష్, వెంకటేష్, స్వర్ణలత, అశోక్, రాకేష్ రెడ్డి, హన్మత్ రావు, రాజు, జావిద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి మండలంలోని చిట్యాల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తాడ్వాయి మండలంలో గల ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిట్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ఆకస్మిక తనఖీ చేయడం జరిగింది. ఆకస్మికతనికిలో భాగంగా జిల్లా కలెక్టర్ చిట్యాలలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో అందుతున్నటువంటి సేవలు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు మరియు గ్రామస్తులు అందరూ చిట్యాల గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో అందుతున్నటువంటి సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు, వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు మరియు వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచనలు అందించారు అట్లాగే ప్రజలు వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు నిర్ధారించు పరీక్షలకు సంబంధించిన ఆర్.డ్.టి.కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఇట్టి ఆకస్మిక తనిఖీలో డాక్టర్ విద్యా ప్రోగ్రాం ఆఫీసర్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మరియు డాక్టర్ ప్రభు కిరణ్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి దోమకొండ డివిజన్, ఇతర వైద్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి జయంతి వేడుకలు

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద భారత్ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 81వ జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు. పట్టణ అధ్యక్షులు భగవాన్ మాట్లాడుతూ. భారతదేశానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. భారతదేశాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఐటీ, విద్యా, టెలికాం, రక్షణ, వాణిజ్య, సంస్కరణలు ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముందున్న కర్తవ్యమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మోస్రా సాయరెడ్డి, సంజీవరెడ్డి, నవీన్ రాజ్, మూస, గోపాల్, గంగాధర్, ముస్తాక్, జబీర్, సుజాత, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో వరి పంటల పరిశీలన..

**సూర్య- నవీపేట్**



మండలంలో గల రాంపూర్ శివారు క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ రైతులతో కలిసి వరి పంటలను బుధవారం పరిశీలించారు. నల్లి పురుగు వరి పంటకు నష్టం కలిగించే తెగులును గమనించారు. దీనిని కంకి నల్లి అని కూడా పిలుస్తారని తెలిపారు. ఈ పురుగు వరి మొక్కల ఆకు రసాన్ని పీల్చి ఆకుల పై మచ్చలు ఏర్పడేలా చేసి పంట దిగుబడి తగ్గిస్తుంది. నల్లి పురుగులు ఆకు కింద భాగంలో చిన్నగా ఎరుపు లేదా పసుపు రంగు లో ఉండి రసం పీల్చడం వల్ల ఆకు పసుపు రంగులోకి మారి ఎండిపోతు ందని, కంకులపై దాడి చేసి కంకులు ఎదగకుండా చేస్తాయని. నల్లి పురు గు ఉధృతి పెరిగితే పంట పొట్ట దశలో నష్టం కలిగి దిగుబడి తగ్గిపోతుం దని అన్నారు. నివారణ కొరకు మార్కెట్లో లభించే నల్లి మందులను ఉప యోగించి నల్లి పురుగులను నివారించవచ్చు. ప్రొఫైనొఫాస్ 50% EC @500 ml (లేదా), థియోక్లోప్రైడ్ 21.7%SC @200ml (లేదా) ఆభమేక టిన్ 1.9% EC@150 ml,(లేదా) , ప్రోపర్జైట్ 57% EC 250ml (లేదా) ఫెన్పైరాక్సిమేట్ 5% SC @60ml (లేక) స్పైరోమెసిఫెన్ 22.9% SC ఏ 250 మి.లీ చొప్పున పిచికారీ చేయడం వలన వరి నల్లిని నివారించవ చ్చునని తెలిపారు. వేప నూనె వంటి సహజ సిద్ధమైన మందులను కూడా ఉపయోగించవచ్చు అన్నారు. పంట చుట్టూ గడ్డి లేకుండా శుభ్రంగా ఉంచు కోవడం, సరైన రీతిలో నీరు అందించడం వల్ల నల్లి పురుగుల ఉధృతిని తగ్గించడంలో సహాయపడతాయి తెలిపినారు. తెగులు సోకిన మొక్కలను ఎప్పటికప్పుడు పొలం నుండి తొలగించడం ద్వారా, తెగులు వ్యాపించ కుండా నిరోధించవచ్చని సూచించారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ రమేష్, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం మెంగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ యూత్ నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు.బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మార్గం సాయిలు,గ్రామ యూత్ నాయకులు భూమేష్ కాంగ్రెస్ పార్టీలో కలవడంతో ఎమ్మెల్యే మదన్మోహన్రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏలుగా చేయని అభివృద్ధి ఎల్లారెడ్డి నియోజకవర్గ 20 నెలలో సాధ్యమైందని అన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని అన్నారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు అట్టెం శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు బాలగౌడ్,రమేష్,శివలాల్, తదితరులు పాల్గొన్నారు.

## ముప్కాల్ లో కార్డన్ అండ్ సర్చ్ చేసిన పోలీసులు

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలో ఆకస్మికంగా డివిజన్ స్థాయి పోలీసుల అంతా కలిసి బుదవారం సాయంత్రం కార్డన్ అండ్ సెర్చ్ చేయడం జరిగింది. దీనిలో గ్రామంలోని సుభాష్ కాలనీ లో మొత్తం తిరుగుతూ పత్రాలు లేనటువంటి వాహనాలను తీసుకొచ్చి సీజ్ చేయడం జరిగింది. దీనిలో మొత్తం 37 బైక్లను,3 ఆటో లు , రెండు టాటా ఏసీ లను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడు తూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పని సరి అని, అన్ని పత్రాలు సరిగా చూయించి వాహనాలను తీసుకెళ్లాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, ఆన్లైన్ గేమింగ్ బారిన పడవద్దని అన్నారు. భీంగల్ సీఐ సత్యనారాయణ గౌడ్, ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ ,బాల్కొండ ఎస్సై శైలేందర్ , కమ్మర్పల్లి ఎస్ అనిల్ , మోర్తాడ్ ఎస్సై రాము , ఎరుగట్ల ఎస్సై రాజేశ్వర్ , నందిపేట్ ఎస్సై రాము, భీంగల్ ఎస్సై సందీప్, వెల్పూర్ ఎస్సై సంజీవ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అన్నా.. మీకు సెల్యూట్!

**- 24 గంటల డ్యూటీ.. ఆరోగ్యంపై ప్రభావం -పండగలోను బందోబస్తు -కనిపించని త్యాగం**

**సూర్య బాన్సువాడ**

పోలీసు అంటే చాలామందికి కఠినతనే గుర్తుకు వస్తుంది. ట్రాఫిక్ వద్ద వాహనాలను ఆపడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిని మందలించడం, నేరస్థులను అదుపులోకి తీసుకోవడం ఇవన్నీ మన కళ్లకు పడే సన్నివేశాలు. కానీ వారి జీవితంలోని లాలిత్యం, త్యాగం, మానవత్వం మాత్రం చాలా అరుదుగా మనకు కనిపిస్తాయి. ప్రజల రక్షణ కోసం వారు రాత్రింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా కష్టపడు తుంటారు. వర్షం,ఎండ, చలి ఏ పరిస్థితుల్లోనైనా డ్యూటీ చేయాల్సిందే.




**పండుగలోనూ బందోబస్తే .. భక్తికి కాపలాదారు...**

పండుగ రోజున ప్రతి కుటుంబం ఆలయాలకు వెళ్లి ఆనందంగా గడుపుతుంది. కానీ ఒక పోలీస్ మాత్రం అదే రోజు బందోబస్తులో నిలబడతాడు. ఒక చిన్నారి తల్లిని అడిగిన ప్రశ్న హృదయాన్ని కదిలిస్తుంది.అమ్మా అందరూ నాన్నలతో గుడికి వెళ్తున్నారు. మన నాన్న ఎందుకు రాలేదు,తల్లి ఇచ్చిన సమాధానం నీనాన్న గుడికి రాకపోయినా,వందలాది కుటుంబాలు భక్తితో దేవుడిని దర్శించుకునేందుకు కాపలా కాస్తున్నాడు.అదే ఆయన నిజమైన భక్తి.

**24 గంటల డ్యూటీ .. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం..**

పోలీసులకు ఫిక్స్డ్ వర్కింగ్ అవర్స్ ఉండవు. ఉదయం 8 గంటలకు మొదలైన డ్యూటీ మరుసటి రోజు ఉదయం ముగుస్తుంది. కొన్నిసార్లు డ్యూటీ పూర్తవగానే ఉన్నతాధికారి ఫోన్ చేస్తే వెంటనే తిరిగి పనిలో చేరాలి. అతిగా పనిచేసే జీవనశైలి వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. నిద్రలేమి, మానసిక ఒత్తిడి కారణంగా హైబీపీ, షుగర్, హార్ట్ సమస్యలు ఎక్కువవు తున్నాయి.తెలంగాణలో ఇటీవల జరిగిన వైద్యపరీక్షల్లో 65% మందికి హైబీపీ, 42% మందికి షుగర్ ఉన్నట్లు తేలింది. వర్షం,ఎండ, కాలుష్యం మధ్య బహిరంగ డ్యూటీలు శ్వాసకోశ సమస్యలు, డీహైడ్రేషన్‌కు దారి తీస్తున్నాయి.

**రాజకీయ ఒత్తిడులు ..**

పోలీసుల పనిలో మరో సవాలు రాజకీయ ఒత్తిడి.నిరసనలు, సభలు, ప్రజాసమస్యలను చట్టం ప్రకారం నిర్వహించాలన్నా, చాలా సందర్భాల్లో రాజకీయ ఆదేశాలు అడ్డు తగులుతాయి.దీంతోపోలీ సులు చట్టం అమలు చేయాలా లేక రాజకీయ నిర్ణయాలకు లోబడాలా అనే సంక్షోభంలో పడతారు.ఇది వారి నిష్పాక్షికతను దెబ్బతీసి మానసిక ఒత్తిడిని మరింత పెంచుతుంది..

**కుటుంబాల మౌన త్యాగం..**

పోలీసు ఒక్కరే కాదు,అతని కుటుంబమూ త్యాగం చేస్తుంది. పిల్లల పుట్టినరోజులు, ఇంటి కార్యక్రమాలు, పండుగలు చాలాసార్లు నాన్న లేకుండానే జరగాల్సి వస్తుంది.ఆ బాధ చిన్నారుల హృదయంలో ఖాళీని మిగిల్చినా,చివరికి గర్వమే మిగులుతుంది. “నా నాన్న సమాజం కోసం పనిచేస్తున్నాడు” అనే భావనవారిని నిలబెడుతుంది.

**సమాజం , ప్రభుత్వంచేయాల్సిన కర్తవ్యం..**

పోలీసుల కోసం షిఫ్ట్ పద్ధతి తప్పనిసరి చేయాలి.ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలి.రాజకీయ జోక్యం తగ్గించాలి, చట్టపరమైన స్వేచ్ఛ కల్పించాలి.వారానికి ఒక రోజు “ఫ్యామిలీ డే” విధానాన్ని ప్రవేశపెట్టాలి.

**సమాజపు అజ్ఞాత దేవుళ్లు...**

పోలీసులు కేవలం కఠినతకు ప్రతీకలు కాదు. వారి జీవితం త్యాగాలతో నిండి ఉంది. ప్రజల రక్షణ కోసం వారు తమ ఆరోగ్యం, కుటుంబం,వ్యక్తిగత జీవితం అన్నీ పక్కన పెడుతున్నారు .మన పండుగ భద్రంగా జరగాల ంటే, ఒక పోలీస్ తన పండుగను త్యాగం చేయాలి.అందుకే ఆయనే నిజమైన రక్షకుడు, సమాజపు అజ్ఞాత దేవుడు.పోలీస్ అన్నా,మీ సేవలకు మనస్ఫూర్తిగా సెల్యూట్

# ఎల్లారెడ్డిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి..!

**- యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ -సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నినాదాలు చేశారు అనంతరం ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ ప్రాణాలర్పించారు. ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచనే 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారు.స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ



టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందనీ పేర్కొన్నారు.సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపేది కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా అన్నారు.రాజీవ్ గాంధీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి.రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకుని 21 ఏళ్లు నిండిన వారు శాసన సభకు పోటీ చేసేలా చట్టాన్ని సవరించేందుకు కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.ఆ కలలన్నీ సాకారం కావాలంటే దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలి.రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే వరకు విశ్రమించబోం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్న లక్ష్మణ్ , మాజీ జడ్పిటిసి గయాజుద్దీన్, డాన్స్ మాస్టర్ బిట్ల సురేందర్, కాంగ్రెస్ యువ నాయకుడు హాజరుకాద్రి, కాంగ్రెస్ నాయకుడు చుక్క ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

**- పి ఆర్ టి యు మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ -పి ఆర్ టి యు అధ్యక్షుడు పట్లోల శ్రీనివాస్**

**సూర్య ఎల్లారెడ్డి**

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని వచ్చే నెల సెప్టెంబర్1న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న పి ఆర్ టి యు మహా ధర్నాను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు.. ప్రభుత్వ ఉద్యోగులు విజయవంతం చేయాలని పి ఆర్ టి యు నాయకులు కోరారు. ఈ ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం ఎల్లారెడ్డిలో ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ లింగపురం రాజులు పోస్టర్ ను ఆవిష్కరించారు , ఈ సందర్భంగా పిఆర్టియు అధ్యక్షుడు పట్లొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.దేశవ్యాప్తంగా సీపీఎస్ విధానం అమల్లో ఉందని, పాలకపక్షాలు.. ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని వారు




ఆరోపించారు. వెంటనే సీపీఎస్?ను రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు పట్లోల్ల శ్రీనివాస్, నాయిని వినయ్, నాగరాజు, దాసిరం, కృష్ణమూర్తి, షాకిర్ , మహేష్ , వడ్డీ వెంకటేశ్వరరావు, సముద్రాల వెంకటేశ్వరరావు, శివ నరసింహారావు, సత్యనారాయణ, విగ్నేశ్వర్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## యువ తెలంగాణ ప్రో కబడ్డీ ఛాంపియన్ - 2025 క్యాంపు ప్రారంభం

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



యువ తెలంగాణ ప్రో కబడ్డీ ఛాంపియన్ – 2025 క్యాంపు బుధవారం రోజు ఉదయం భుదేవ్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర, జిల్లా స్థాయి కబడ్డీ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించడం జరిగిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు అంద్యాల లింగయ్య, కె.గంగాధర్ లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో 8జట్లు ఇట్టి ప్రో లీగ్ లో తలపడనున్నట్లు వెల్లడించారు. ఎనిమిది జట్లలో ఒక జట్టు అనగా ‘శాతవాహన సైనిక్’ టీంను జిల్లా కు ఇవ్వడం అందులో భాగంగా ముప్కాల్ భుదేవ్ ఇండోర్ స్టేడియంలో క్రీడా జట్టుకు శిక్షణ అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 25వ తేదీ వరకు క్యాంపు కొనసాగుతుందని అన్నారు. చీఫ్ కోచ్ గా ప్రశాంత్ వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా క్రీడల నిర్వహణ అధికారి పవన్ కుమార్, కోచ్ ప్రశాంత్ లను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల నిర్వహణ అధికారి పవన్ కుమార్, జిల్లా కబడ్డీ ఉపాధ్యక్షులు గంగారెడ్డి, ముస్కు భూమేశ్వర్, బద్దం నర్సారెడ్డి, ముస్కు మోహన్, ఎన్.అంజయ్య, పీడీ రాజ్ కుమార్, పీఈటి అన్వేష్, టి.సాయన్న, గోపీనాథ్, రఫీ, ముఖిద్, పోశెట్టి, గైని రమేష్, గొర్రె రాములు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలి

**- వాల్ పోస్టర్ల ఆవిష్కరణ**

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



సీపీఎస్ మహాధర్నా వాల్ పోస్టర్లను ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో పీఆర్టీయూ టీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద పెద్ద ఎత్తున తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీపీఎస్ ను పునరుద్ధరణ చేసేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ నాయకులు, ఆయా పాఠశాలాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలు

**సూర్య బాల్కొండ/ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రంలో హరిజనవాడ ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రీ ప్రైమరీ ప్రారంభోత్సవం సందర్భంగా నూతనంగా ఉద్యోగ అవకాశాల కోసం ప్రకటనను విడుదల చేశారు. పాఠశాలలో ఇంస్ట్రాక్టర్, ఆయా పోస్టులకై కాంట్రాక్టు పద్ధతిలో దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇంస్ట్రాక్టర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణత, ఆయా పోస్టుకై 7వ తరగతి పూర్తి చేసిన వారు ఈ నెల 23 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానికేతరులకు తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశరథ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.